భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

బూర్గంపహాడ్, ఆగస్టు 13: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం సీతారాములకు నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. గాలిగోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

బాధ్యతలు స్వీకరించిన నూతన ప్రిన్సిపాల్

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 13: మండల కేంద్రంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నూతన ప్రిన్సిపాల్‌గా డాక్టర్ చిన్నప్పయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదే కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేస్తూ ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందిన ఆయన మరలా రామచంద్ర కాలేజీకి రావడంతో అధ్యాపకులు, సిబ్బంది ఆయనకు ప్రత్యేకంగా ఆహ్వానం పలికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వనజ, డాక్టర్ పూర్ణచందర్, డాక్టర్ వెంకన్న, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ మధు, డాక్టర్ సుష్మిత, రజిని, డాక్టర్ సునీత, పాల్వంచ కళాశాల ప్రిన్సిపాల్ పద్మ, టేకులపల్లి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సులోచనరాణి పాల్గొన్నారు.

ఉత్తమ సింగరేణియన్, కార్మికుల ఎంపిక

రామవరం, ఆగస్టు 13: సింగరేణి కొత్తగూడెం ఏరియాలో గురువారం జరిగే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏరియాలో ఉత్తమ కార్మికులు, సింగరేణియన్‌ను అధికారులు ఎంపిక చేశారు. కిష్టారం ఓసీలో ఫిట్టర్‌గా పనిచేస్తున్న అయినవెల్లి శ్రీనివాసరావును ఉత్తమ సింగరేణియన్‌గా ఎంపిక చేశారు. ఉత్తమ కార్మికులుగా పీవీకేలో ఫిట్టర్‌గా విజయభాస్కర్, కున్సోత్ రాంచందర్(కోల కట్టర్), జేవీఆర్‌వోసీలో ఎలక్ట్రీసియన్‌గా ఉన్న బాలసుబ్రహ్మణ్యం, జేవీఆర్‌వోసీ ఈపీ ఆపరేటర్ వెంకటేశ్వరచారీ, కిస్టారం ఓసీలో ఈపీ ఆపరేటర్ బొక్క శ్రీనివాస్, కిస్టారం ఓసీ జనరల్ మజ్దూర్ అవునూరు రాజేశ్వరరావు, ఆర్‌సీహెచ్‌పీ కన్వేయర్ ఆపరేటర్ ఎం.సురేందర్, జేవీఆర్ సీహెచ్‌పీలో జనరల్ మజ్దూర్‌గా ఉన్న ఎరవెల్లి నగేష్ ఎంపికయ్యారు.

రామయ్యను దర్శించుకున్న కస్టమ్స్ కమిషనర్

బూర్గంపహాడ్, ఆగస్టు 13: భద్రాచలం సీతారామచంద్రస్వామిని హైదరాబాద్ కమిషనరేట్ కస్టమ్స్ కమిషనర్ డీపీ నాయుడు మంగళవారం కుటుం బసమేతంగా దర్శించుకున్నారు. తొలుత ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీతాయారు అమ్మవారిని, అభయాంజనేయ స్వామిని దర్శించి పూజలు చేశారు. ఆయనకు అర్చకులు శేషవస్త్రాలు, రామయ్య తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు లైసెన్స్ హక్కుల మంజూరు కోసం వేలం

బూర్గంపహాడ్, ఆగస్టు 13: భద్రాచలంలోని తానీషా కల్యాణ మండపం వద్ద ఆలయ ఈవో రమాదేవి ఆధ్వర్యంలో బుధవారం లైసెన్సు హక్కుల మంజూరు కోసం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఈవో రమాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫొటోలైసెన్స్ హక్కు, మొబైల్ భద్రపర్చు లైసెన్స్ హక్కు, గౌతమీ క్యాంటిన్ నిర్వహణతో పాటు పర్ణశాల ఆలయం వద్ద చెక్కబొమ్మలు, పూలు విక్రయించుకునేందుకు, ఫ్యాన్సీషాపు నిర్వహణ, హీరోగ్లామర్ బైక్ (సీల్డ్‌బండి) లైసెన్స్ కోసం వేలం నిర్వహిస్తున్నామన్నారు. పాటదారులు బుధవారం ఉదయం 11 గంటలకు ఆయా ప్రదేశాల్లో వేలంలో పాల్గొనాలని, ఈ వేలంలో బాకీ ఉన్నవారు, తగాదా ఉన్నవారు పాల్గొనడానికి అనర్హులని తెలిపారు. వివరాలకు పాటదారులు 08743-232428, 9515545354లను సంప్రదించాలని ఆమె కోరారు.

ఐటీఐల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సారపాక, ఆగస్టు 13: 2024-25 విద్యాసంవత్సరానికి గాను ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో ప్రవేశాల కోసం మూడోవ విడత ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని కృష్ణసాగర్ ఆశ్రమ పారిశ్రామిక శిక్షణా సంస్థ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ధర్మాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో ధృవీకరణ పత్రాలు అప్‌లోడ్ చేసుకుని 10వ తరగతి ఉత్తీర్ణత పొంది 01-08-2024 నాటికి 14 ఏళ్లు నిండిన వార్రై ఉండాలన్నారు. ఈనెల 17వ తేదీవరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు.

తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలి

టేకులపల్లి, ఆగస్టు 13: గ్రామీణ ప్రాంతాల్లో తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఏ.చిన్న యాకయ్య అన్నారు. మంగళవారం మండలంలోని బోడు బ్రాంచ్ ఆఫీస్ పరిధి కొప్పురాయిలో డీసీడీపీ ప్రోగ్రాంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తపాలాశాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం అన్ని రకాల సేవలను అందిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంవోఎస్ లక్ష్మీనరసింహారావు, అబ్దుల్, ఎస్‌పీఎం సత్యనారాయణ, సెక్రటరీ సంజీవ్, బీపీఎం గౌతమి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని సమ్మె

భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో విధులు బహిష్కరించిన కార్మికులు

బూర్గంపహాడ్, ఆగస్టు 13 : నాలుగు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న దాదాపు 100 మంది కాంట్రాక్టు కార్మికులు మంగళవారం విధులు బహిష్కరించి సమ్మెకు దిగారు. సమ్మెకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేశ్ సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శానిటేషన్, పేషెంట్ కేర్ సిబ్బంది, సెక్యూరిటీ గార్డులు, వివిధ విభాగాల్లో పనిచేసే సిబ్బందికి నాలుగు నెలలుగా వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు ఎమ్మెల్యే, ఆస్పత్రి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లినా హామీ ఇచ్చారే తప్ప న్యాయం చేయలేదని ఆరోపించారు. వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్‌కు విన్నవించినా వేతనాలు రాలేదన్నారు. వెంటనే వారి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమ్మెకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంబీ నర్సారెడ్డి, సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మద్దతు పలికారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ నాయకులు శరత్‌బాబు, వైవీ రామారావు, సంతోశ్, నాగరాజు, లక్ష్మణ్, రాము, ఆసుపత్రి వర్కర్స్ యూనియన్ నాయకులు రమాదేవి, వరలక్ష్మి, రమణమ్మ, నర్సింహారావు, రమేశ్, నాగరాజు, నిర్మల, భాస్కర్, గీత, నరేందర్, మహబూబ్ పాల్గొన్నారు.

రుణమాఫీ చెక్కుల పంపిణీ

పాల్వంచ రూరల్, ఆగస్టు 13: రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రుణాల మంజూరు చెక్కులను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అందజేశారు. పాల్వంచ సొసైటీ ద్వార కార్యాలయంలో మంగళవారం మండలంలోని 530 మంది రైతులకు కోటి 54 లక్షల రుణాల చెక్కులను అందజేశారు. డీసీఎంఎస్ చైర్మన్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరావు, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఈవో శంకర్, డీసీసీబీ మేనేజర్ స్వప్న, సొసైటీ డైరెక్టర్లు రామ్మోహన్‌రావు, నారాయణరావు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

సారపాక, ఆగస్టు 13: ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ ఉంటే విజయం వారి సొంతమని, ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని తహసీల్దార్ ముజాహిద్ అన్నారు. మంగళవారం మండలంలోని సోంపల్లి ఎంపీయూపీ పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు పాఠశాల హెచ్‌ఎం గోవిందు ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ముజాహిద్, ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 12 ఏళ్లుగా పాఠశాలలో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దడం గొప్ప విషయమన్నారు. తాను ఒక టీచర్ అని తహసీల్దార్ గుర్తుచేసుకుంటూ నేను చదువు చెప్పిన సమయంలో ఎందరో విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌లు చేసిన వారున్నారన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం ఉషారాణి, మోరంపల్లిబంజర్ హైస్కూల్ హెచ్‌ఎం ఆదినారాయణ, రిటైర్డ్ హెచ్‌ఎం కె.వెంకటేశ్వర్లు(కేవీ), పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు శంకర్, అంజనాపురం హెచ్‌ఎం కిషన్, మోరంపల్లిబంజర్ ప్రైమరీ హెచ్‌ఎం శిరోమణి, పోలవరం హెచ్‌ఎం ఉమ, గ్రామపెద్దలు గాదె నర్సిరెడ్డి, పండగ రాములు, బాగి వెంకట్రావు, లక్ష్మినారాయణ, బర్ల ప్రభాకర్, బర్ల అనసూర్యమ్మ, సుశీల, అంగన్‌వాడీ టీచర్ గోపోజి, దేవమణి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహసీల్దార్ ముజాహిద్

చేతన ఫౌండేషన్ కార్యక్రమాలు అభినందనీయం

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 13: చేతన ఫౌండేషన్ దశాబ్ద కాలంగా చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని, వీరిని ఆదర్శంగా తీసుకొని గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు స్వచ్ఛంద సేవా సంస్థలు, ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో సాబీర్‌పాషా, చంద్రగిరి శ్రీనివాసరావు, దీటి లక్ష్మీపతి, దారా శ్రీను, కోడి లింగయ్య, కుంజా రాంబాబు, ఎస్‌కే రషీద్, రూప్లా నాయక్, రవికుమార్, దాతలు భూక్యా రాంబాబు, దొబ్బల రమేష్ పాల్గొన్నారు.

బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 13: మండలంలోని మైలారం పంచాయతీలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గిరిజన విద్యార్థులకు చేతన ఫౌండేషన్ సహకారంతో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా బ్యాగులు పంపిణీ చేశారు. సాబీర్‌పాషా, షేక్ రషీద్, రూప్లా, రవి కుమార్, బి. రమేష్, చంద్రగిరి శ్రీనివాసరావు, లక్ష్మీపతి, దారా శ్రీనివాస్, కుంజా రాంబాబు, జలీల్ పాషా, భూక్యా రాంబాబు, కోడి లింగయ్య, జుత్తు శ్రీనివాస్, కోసినా ప్రభాకర్, కరెబోయిన పెద్దమల్లయ్య, నరేష్, రాజ్‌కపూర్, విజయ్, లాలు పాల్గొన్నారు.

సైకిళ్ల పంపిణీ..

ములకలపల్లి, ఆగస్టు 13: మండలంలని తిమ్మంపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దాతలు జలగం సంతోష్‌కుమార్, జ్ఞానప్రకాష్, సరబు సత్యనారాయణ ఆర్థిక సహాయంతో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోనే సమాజమార్పులో భాగస్వామ్యం కావాలని, ఉన్నత ఆలోచనలు కలిగిన విద్యార్థులకు ఉన్నత భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శంకర్, తహసీల్దార్ పుల్లారావు, నాయకులు తాండ్ర ప్రభాకర్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వొద్దు

దమ్మపేట, ఆగస్టు 13: మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించాలనే ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పేర్కొన్నారు. మండలపల్లిలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం జరిగిన మధ్యాహ్న భోజన వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మధ్యాహ్న భోజన వర్కర్లకు రూ.10 వేలు ఇస్తామని హామీ ఇచ్చిందని, దీనికి విరుద్ధంగా హరే రామ హరే క్రిష్ణ ఫౌండేషన్‌కు ఈ పథకాన్ని అప్పగించాలని యత్నిస్తోందని ఆరోపించారు. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జ్యోతి, జయ, కృష్ణవేణి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథాకాన్ని నిర్వీర్యం చేసేలా ఉంది

టేకులపల్లి, ఆగస్టు 13: మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేసేలా ప్రభుత్వం ముందుకు సాగుతుంది అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ అన్నారు. మండలంలోని ఎంఈవో కార్యాలయంలో సీఐటీయు నాయకులు, మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి మంగళవారం ఎంఈవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈసం రాణి, నాగలక్ష్మి, భూక్యా మంగి, గుగులోత్ సోనా, బుల్లి, చుక్కమ్మ, పొట్టెమ్మ, బానోత్ సుశీల, మహేశ్వరి, బుచ్చమ్మ, చీమల నాగమణి, మాల పల్లి, లక్ష్మి పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న నాయకులు, కార్మికులు

తపాలా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఖమ్మం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ వీరభద్రస్వామి

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 13: తపాల ద్వారా అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ వీరభద్రస్వామి ప్రజలకు కోరారు. మంగళవారం నారంవారిగూడెంలోని బ్రాంచ్ పోస్టు ఆఫీస్ ఆవరణలో డీసీడీపీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్, ఎస్‌పీఎం సాయి, మెయిల్ ఓవర్సీస్ శేషుకుమార్, జీపీ కార్యదర్శి బిట్టా వెంకటేశ్వర్లు, ఎస్‌ఈఆర్‌పీ సీసీ అపర్ణ, గ్రామదీపికలు రేవతి, కృష్ణకుమారి, బీపీఎం దుర్వాసరావు, ఏబీపీఎం రామారావు, అంగనన్‌వాడీ టీచర్లు వెంకటేశ్వరమ్మ, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక సేవా పరుడు పాలడుగు శ్రీనివాస్

రామవరం, ఆగస్టు 13: కార్మికులతో సత్సంబంధాలు కలిగి ఉండడమే కాకుండా యాజమాన్యానికి, కార్మికులకు వారధిలా ఉండి కష్టంలో నేనున్నా అంటూ భరోసా కల్పించే వ్యక్తి పాలడుగు శ్రీనివాస్ అని ఏఐటీయూసీ హుమాయున్ అన్నారు. కొత్తగూడెం ఏరియా పీవీకే 5 గనిలో మేనేజర్ విధులు నిర్వహించి బదిలీపై కార్పొరేట్‌కు వెళ్తున్న పాలడుగు శ్రీనివాస్‌ని కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గట్టయ్య, వీరస్వామి, రాములు, సందెబోయిన శ్రీనివాస్, రాజేశ్వరరావు, నాగేశ్వరరావు, మధు కృష్ణ, రాజేశ్వరరావు, బోయపాటి నాగేశ్వరరావు, రమేష్, బీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

12 మంది సెక్యూరిటీ గార్డుల బదిలీలు

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 13: సింగరేణి ఎస్అండ్‌పీసీ విభాగంలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. బెల్లంపల్లిలో పనిచేస్తున్న చంద్రశేఖర్, జే.శ్రీనివాస్‌ను మందమర్రికి, కార్పొరేట్‌లో సీనియర్ సెక్యూరిటీ గార్డు రామలక్ష్మారెడ్డిని ఆర్జీ 3 ఏరియాకు, కార్పొరేట్‌లో పనిచేస్తున్న మల్లికార్జున్‌రావును మందమర్రికి బదిలీ చేశారు. మందమర్రి బి.రమేష్‌ను హైదరాబాద్‌కు, మందమర్రిలోని సీనియర్ సెక్యూరిటీ గార్డు బాబును ఆర్జీ2 ఏరియాకు, మందమర్రికి చెందిన జంగా కృష్ణస్వామిని మణుగూరుకు, అనుగుల రాజయ్యను భూపాలపల్లికి, ఆర్జీ3లో పనిచేస్తున్న శ్రీనివాస్‌యాదవ్ మణుగూరు, రాజయ్యను బెల్లంపల్లికి బదిలీ చేశారు. ఇల్లెందుకు చెందిన లింగాల జగన్నాథంను శ్రీరాంపూర్‌కు, ఇల్లెందులోని సుఖ్‌లాల్‌ను బెల్లంపల్లికి బదిలీ చేశారు.

మెనూలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించం

మణుగూరు టౌన్, ఆగస్టు 13: విద్యార్థులకు అందించే మెనూలో నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని ఎస్సీ హాస్టల్ వార్డెన్‌పై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మంగళవారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో పాదయాత్ర నిర్వహించారు. సుందరయ్యనగర్, మేదర్‌బస్తీల్లో ప్రజలనుంచి పలు సమస్యలు తెలుసుకున్నారు. అదేవిధంగా మండలంలోని అగ్ని మాపక కేంద్రాన్ని, ఎస్సీ హాస్టల్‌ను సందర్శించి హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పిరినాకి నవీన్, శివ సైదులు, అధికారులు పాల్గొన్నారు.

సీఆర్‌పీఎఫ్ 151వ బెటాలియన్ ఆధ్వర్యంలో ర్యాలీ

చర్ల, ఆగస్టు13: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతున్న సంబురాల్లో భాగంగా 151బెటాలియన్ ఆధ్వర్యంలో కలివేరు క్యాంపు నుంచి చర్ల వరకు మంగళవారం మోటారుసైకిల్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో జై భారత్, భారత్‌మాతాకి జై అంటూ నినాదాలు చేశారు.

విద్యుద్దీపాలంకరణలో సింగరేణి హెడ్డాఫీస్

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 13: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సింగణి హెడ్డాఫీస్ విద్యుద్దీపాలంకరణలో వెలుగులు విరజిమ్ముతోంది.

విద్యుత్ దీపాలంకరణలో ఉన్న సింగరేణి హెడ్డాఫీస్

గంజాయి విక్రయితల రిమాండ్

మణుగూరు టౌన్, ఆగస్టు 13: మండలంలోని కూనవరం రైల్వే గేట్ వద్ద కొందరు వ్యక్తుల నుంచి గంజాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసిన ఘటన మణుగూరు మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. సీఐ సతీశ్‌కుమార్ కథనం ప్రకారం.. మండలంలోని కూనవరం ప్రాంతానికి చెందిన కోరం శేషు, ఎన్నిక కామరాజు, నూప రామకృష్ణ, ఎనిక తేజవర్ధన్, ఎస్కే వాజిద్, జూపల్లి యోగేందర్‌వర్మ అక్కడి రైల్ ట్రాక్ వద్ద మంగళవారం మధ్యాహ్నం అనుమానాస్పదంగా సంచరిస్తున్నారు. అయితే వారు గంజాయి విక్రయానికి పాల్పడుతున్నట్టు సమాచారం అందడంతో పెట్రోలింగ్‌లో ఉన్న ఎస్ఐ మేడా ప్రసాద్ తన సిబ్బందితో వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారు అప్పటికే గంజాయి తాగి ఉన్నట్లు అనుమానం కలిగింది. దీంతో వారికి మూత్ర పరీక్షలు చేయించగా వారు గంజాయి తాగినట్లు నిర్ధారణ అయింది. దీంతో వారిని విచారించగా ఎగువ సీలేరు దగ్గర ఉన్న భగవాన్ హంతల్ అనే వ్యక్తి నుంచి కొద్ది రోజుల క్రితం గంజాయిని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. తాము గంజాయి తాగుతూ తమ మిత్రులకు; స్కూలు, కాలేజీల వద్ద మరికొందరికి విక్రయిస్తున్నట్లు అంగీకరించారు. కాగా, వారి నుంచి పోలీసులు మూడు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వారిని అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించారు.

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల డంపు లభ్యం

రూ.38 లక్షల నగదుతోపాటు ఆయుధ, వస్తు సామగ్రి స్వాధీనం

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 13 : ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులకు సంబంధించిన డంపును భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అందులో రూ.38 లక్షల నగదుతోపాటు భారీ ఆయుధ, వస్తు సామగ్రి లభ్యం కావడం సంచలనం సృష్టించింది. ఇందుకు సంబంధించిన వివరాలను ఛత్తీస్‌గఢ్ పోలీసు అధికారులు మంగళవారం వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పూర్ రేంజ్‌లో గల గరియాబంద్-ధంతరి జిల్లాల సరిహద్దు ఛోటేగోబ్రా, పెండ్రా అటవీ ప్రాంతాల్లో రెండు జిల్లాలకు చెందిన పోలీస్, సీఆర్‌పీఎఫ్ భద్రతా దళాలు ఈ నెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు సెర్చింగ్ ఆపరేషన్స్ నిర్వహించాయి. ఇందులో భాగంగా ఆయా అటవీ ప్రాంతాల్లో మావోయిస్టుల స్థావరాలను గుర్తించి.. అక్కడి భూమిలో కొన్నిఫీట్ల లోతు తవ్వి దాచిన డంపులను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. కొన్ని ప్రదేశాల్లో మావోయిస్టులు స్టీల్ డబ్బాల్లో దాచిన భారీ నోట్ల కట్టలు లభ్యమయ్యాయి. ఆరు బండిళ్ల రూ.2 వేల నోట్ల కట్టలు, 52 బండిళ్ల రూ.500 నోట్ల కట్టలు, మరికొన్ని రూ.100 నోట్ల కట్టలు.. మొత్తం రూ.38 లక్షల నగదు డంపులో ఉన్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. నగదుతోపాటు 23 బ్యారల్ గ్రనేడ్ లాంచర్ల రౌండ్లు, రెండు టిఫిన్ ఐఈడీలు, మందుగుండు తయారీ సామగ్రి, రెండు కిలోల గన్ పౌడర్‌తో సహ మావోయిస్టులకు సంబంధించిన యూనిఫాం, ఇతర వస్తు సామగ్రిని భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. మావోయిస్టు పార్టీ అగ్రనేతల ఆదేశాల మేరకు ఇతర వ్యక్తుల వద్ద నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై గరియాబంద్ జిల్లా మెయిన్‌పూర్ పోలీస్‌స్టేషన్, ధంతారి జిల్లా మెచ్కా పోలీస్‌స్టేషన్లలో బీఎన్ఎస్ చట్టంలోని పలు సెక్షన్లతో పాటు ఆయుధ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేశారు

రెండు బైకులు ఢీ.. ముగ్గురికి గాయాలు

ఆళ్ళపల్లి, ఆగస్టు 13: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని రఘువాపురం పంచాయతీ బండారుగూడెం గ్రామం మూలమలుపు వద్ద మంగళవారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొనడంతో ముగ్గురు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. మర్కోడు ఆర్ఐ బుల్లిబాబు మర్కోడు నుంచి ఆళ్లపల్లికి వస్తున్నారు. అదే క్రమంలో మర్కోడు గ్రామానికి చెందిన మల్కం పాపయ్య, ఎట్టి నర్సయ్య, పాయం కృష్ణ ముగ్గురు ద్విచక్ర వాహనంపై టేకులపల్లి మండలం సిద్దారం గ్రామంలోని తమ బంధువుల ఇంటికి వెళ్ళి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. క్షతగాత్రులను స్థానిక పీహెచ్‌సీలో చికిత్స చేయించుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

దుమ్ముగూడెం, ఆగస్టు 13: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన మండలంలోని దుమ్ముగూడెం క్రాస్‌రోడ్డు వద్ద మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... వీరభద్రాపురం గ్రామానికి చెందిన ధర్మరాజు లక్ష్మీనగరం నుంచి ఇంటికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా దుమ్ముగూడెం క్రాస్‌రోడ్డు వద్దకు రాగానే స్పీడ్‌బ్రేకర్లు ఉండటంతో అదుపుతప్పి ఎదురుగా వెళుతున్న లారీని ఢీకొట్టాడు. ఈ ఘటనలో ధర్మరాజు తలకు తీవ్రగాయాలు కావడంతో భద్రాచలం ఏరియా వైద్యశాలకు తరలించారు.

భద్రాద్రి గోదావరి వంతెన కింద మృతశిశువు లభ్యం

బూర్గంపహాడ్, ఆగస్టు 13: భద్రాచలం గోదావరి బ్రిడ్జి కింద అప్పుడే పుట్టిన మృతశిశువు ప్రత్యక్షమైన ఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకున్నది. మృతశిశువును ఖననం చేయకుండా, బ్రిడ్జి కింద బండరాళ్లపై గుర్తుతెలియని వ్యక్తులు పడేశారు. గోదావరి నదిలో జాలర్లు చూసి ఆ మృతశిశువును బయటకు తీసుకువచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై విజయలక్ష్మి ఘటనా స్థలానికి చేరుకుని మృతశిశువు (బాలుడి)ని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఏదైనా వైద్యశాలలో మృత శిశువు జన్మిస్తే ఖననం చేసే స్థోమత లేక ఇలా వదిలి వెళ్లారా...లేక బతికే ఉన్న శిశువును ఇలా బండరాళ్లపై పడేసి వెళ్లారా అనేకారణాలు తెలియరాలేదు. ఈ కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దేవాలయాల్లో వన మహోత్సవం

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 13: మండల కేంద్రంలోని బాలాజీ వేంకటేశ్వరస్వామి, శ్రీభ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయాల్లో వన మహోత్సవంలో భాగంగా మంగళవారం ఆలయ సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొక్కలు లేనిదే మానవాళికి మనుగడ లేదని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భావి తరాలకు బంగారు బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టవద్దని వినతి

చంద్రుగొండ, ఆగస్టు 13: ఎస్సీ వర్గీకరణ చేపడితే మాలలు పూర్తిగా అన్యాయమవుతారని మాలమహనాడు నాయకులు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు మంగళవారం వినతిపత్రిం సమర్పించారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టవచ్చని సుప్రీం కోర్టు తీర్పును ఇవ్వడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఎస్సీ వర్గీకరణ వద్దని, ఐక్యతే ముద్దన్నారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెంచి వర్గీకరణ సమస్యను అధిగమించవచ్చన్నారు. కార్యక్రమంలో రాయి రాజా, బడుగు కృష్ణవేణి, ఇల్లంగి బాలికృష్ణ, నాగబాబు, రమేష్, నాగయ్య, క్రింతికుమార్, విష్ణు, గిరి పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

జూలూరుపాడు, ఆగస్టు 13: ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ అన్నారు. పాల్వంచలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రతి రైతుకు బ్యాంకు రుణమాఫీ 2023 డిసెంబర్ 9న చేస్తామని చెప్పి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కానీ జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం కావడంతో పట్టా పాస్‌బుక్‌లు లేవని ఎక్కువ మంది రైతులకు రుణమాఫీ చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాదినేని సతీష్, భూక్యా రమేష్, వందనపు సుబ్బు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

అశ్వాపురం, ఆగస్టు 13: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.8.75లక్షల విలువైన చెక్కులను మండలంలోని లబ్ధిదారులకు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఓరుగంటి రమేశ్‌బాబు, కమటం నరేశ్, ఆవుల రవి, తూము పెదరాఘవులు, పర్వత నరేశ్ పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి వితరణ

బూర్గంపహాడ్, ఆగస్టు 13: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో భక్తులకు నిత్యాన్నదానానికి ఖమ్మం నగరంలోని మామిళ్లగూడేనికి చెందిన దాత ఊటుకూరు శ్రీనివాసరావు మంగళవారం ఆలయ అధికారులకు రూ.1,0,0116 వితరణ చేశారు. దాతలకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి రామయ్య ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి ఆర్థిక సాయం

బూర్గంపహాడ్, ఆగస్టు 13: భద్రాచలంలోని సుభాష్‌నగర్ కాలనీకి చెందిన దివ్యాంగురాలికి వసుధ ఫౌండేషన్ మంగళవారం రూ.10వేలను ఫౌండేషన్ బాధ్యులు అందజేశారు. సుభాష్‌నగర్ కాలనీకి చెందిన బానోత్ సుభద్రకు భర్త మరణించగా ఉన్న ఒక్క కుమార్తె దివ్యాంగురాలు. సుభద్రకు గుండెజబ్బుతో పాటు వెన్నెపూస దెబ్బతినడంతో ఇల్లు గడవని పరిస్థితి ఏర్పడింది. డివిజన్ బాధ్యులు వేమ్నేశ్య శ్రీనివాసరాజుకు ఆ కుటుంబ పరిస్థితి వివరించగా ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన చైర్మన్ సంస్థ తరపున రూ.10వేలు మంజూరు చేయగా వాటిని ఫౌండేషన్ సభ్యులు అందజేశారు.

శ్రీనివాసరావు స్మృతివనాన్ని ట్రైనింగ్ సెంటర్‌గా మారుస్తాం

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

చంద్రుగొండ, ఆగస్టు 13 : దివంగత రేంజర్ చలమల శ్రీనివాసరావు పేరుతో నిర్మించిన స్మృతివనాన్ని ఫారెస్టు అధికారులకు శిక్షణను ఇచ్చే ట్రైనింగ్ సెంటర్‌గా మారుస్తామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. మంగళవారం చంద్రుగొండ రేంజ్ కార్యాలయం నుంచి బెండాలపాడు అటవీప్రాంతంలో శ్రీనివాసరావు పేరుతో నిర్మించిన స్మృతివనం వరకు ఐదు జిల్లాలకు చెందిన అటవీశాఖ అధికారులు, సిబ్బందితో కలిసి భారీ మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె అదినారాయణ, అటవీశాఖ రాష్ట్ర ముఖ్య సంరక్షణాధికారి(సీసీఎఫ్) బీమానాయక్, చలమల శ్రీనివాసరావు సతీమణి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. స్మృతివనంలో శిలఫలాన్ని ప్రారంభించి, మొక్కలను నాటారు.

కనకాద్రి గుట్టలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి : సీసీఎఫ్ భీమా నాయక్

రాష్ట్ర ప్రభుత్వం చలమల శ్రీనివాసరావు స్మృతివనంతోపాటు, కనకాద్రి గుట్టలను ఆరువందల కోట్లతో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని సీసీఎఫ్ బీమానాయక్ స్పష్టం చేశారు. రేంజర్ల అసోసియేషన్ అధ్యక్షుడు సందీప్ రెడ్డి, డీఎఫ్‌వో విశాల్, ఐఎఫ్ఎస్ అనూష్‌అగర్వాల్, డీఎఫ్‌వోలు క్రిష్ణగౌడ్, కొటేశ్వరరావు, రేంజర్ ఎల్లయ్య, తహసీల్దార్ సంధ్యరాణి, ఎంపీడీవో అశోక్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

మెగా జాబ్ మేళాలో ఐటీడీఏ పీవో రాహుల్

బూర్గంపహాడ్, ఆగస్టు 13 : ఉన్నత విద్యను అభ్యసించిన నిరుద్యోగ యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగం వచ్చేంతవరకు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. మంగళవారం భద్రాచలం ఐటీడీఏలోని గిరిజన భవన్‌లో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే ఎంతో శ్రమించాలన్నారు. అందుకోసం ముందస్తుగా జాబ్‌మేళాలో వివిధ కంపెనీల్లో అర్హత మేరకు ప్రైవేటు ఉద్యోగంలో చేరి పనులు చేసుకుంటూ.. ప్రతిరోజూ రెండు గంటల చొప్పున జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించిన అంశాలు చదువుకుని నైపుణ్యం పెంచుకోవాలన్నారు. జాబ్‌మేళాలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా ఉద్యోగావకాశం కల్పిస్తామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంపెనీ ప్రతినిధులు యువతీ, యువకుల ఫీడ్‌బ్యాక్ తీసుకుని రాబోయే రోజుల్లో గ్రూప్-1, 2, 4కు సంబంధించిన కోర్సులకు నిష్ణాతులైన ఫ్యాకల్టీల ఆధ్వర్యంలో శిక్షణ అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్‌రాజు, జేడీఎం హరికృష్ణ, వివిధ కంపెనీల ప్రతినిధులు, గిరిజన యువతీ యువకులు పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలన్నదే ఐటీడీఏ లక్ష్యం

ఐటీడీఏ పీవో రాహుల్

బూర్గంపహాడ్, ఆగస్టు 13: ఆదివాసీ మహిళలు స్వశక్తితో ఎదగాలన్నదే ఐటీడీఏ ప్రధాన లక్ష్యమని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. మంగళవారం జాబ్‌మేళా సందర్భంగా ఆదివాసీ గిరిజన మహిళలు స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఎలాంటి కల్తీ లేకుండా ప్రతి మానవుని ఆరోగ్యానికి ఉపయోగపడే విధంగా మహిళలు తయారు చేసిన మిల్లెట్ బిస్కెట్లు, కొర్రలతో తయారు చేసే బిస్మిల్లా బాద్, రాగి, జొన్నజావ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి సోమవారం ఐటీడీఏకు వచ్చే వారి కోసం స్టాల్ ఏర్పాటు చేసి వీటిని విక్రయించి స్వయం ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా మహిళలు న్యాప్‌కిన్స్ తయారుచేసి మూడు నెలల కొకసారి రూ. 50వేల చొప్పున జీసీసీకి సరఫరా చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మేనేజర్ ఆదినారాయణ, గ్రూప్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.